5-6-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక : 23 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

# జమీన్‌రైతు

కలర్ ఆటో జెరాక్స్
మరియు
లామినేషన్ సౌకర్యం కలదు
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాజా థియేటర్ ఎదురుగా, నెల్లూరు, ఫోన్ - 23649

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

## ఉత్సవం నిరుత్సాహం- ఏర్పాట్లు బ్రహ్మాండం!

నంది అవార్డుల ఉత్సవం నయనానంద కరంగా, రంగరంగ వైభవంగా జరిగింది; సింహపురీయుల చిరకాల కోరికను తనివితీరా తీర్చింది; భాగ్యనగరం నడిబొడ్డున, సర్కారు ముక్కు జడిగా జరిగిపోయే ఈ వెండితెర వెలుగు జాతరను నెల్లూరుకు తరలించుకు వచ్చినందుకు జనార్ధనరెడ్డి ప్రతిష్ఠ పెర్చింది; అనుక్షణం ప్రాణభయంతో, దుర్భేద్యమైన సెక్యూరిటీ వలయం నుంచి తల బయటపెట్టి చూడకుండా, మద్రాసు నగరం వీడి బయటకు రాకుండా, క్షణమొక యుగంగా గడిపే తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితను ఒప్పించి నెల్లూరుకు రప్పించిన ఫలితం దక్కింది. జనార్ధనరెడ్డి బలవంతంపై ఆమె చెన్నపట్నం సరిహద్దు దాటింది కాని, లేకుంటే చస్తే వచ్చేది కాదు.

ఎప్పుడో రెండు నెలల క్రితం హైదరాబాదులో జరిగి పోవలసిన ఉత్సవం ఇది. కాని ఈ ఏడాది నెల్లూరీయుల సమక్షంలోనే అవార్డులు పంచి తీరాలని ముఖ్యమంత్రి ధృఢంగా సంకల్పించడం వల్ల, ఇన్నాళ్ళు ఆలస్యమైంది. ముఖ్యమంత్రితో పాటు,

### నెల్లూరులో నంది అవార్డులు

జిల్లా అధికారులు సైతం ఈ తిరునాళ్ళను జగజ్జేయమానంగా జరపాలన్న పట్టుదలతో పనిచేశారు; మాగుంట సుబ్బరామరెడ్డి గారి కళ్యాణోత్సవం, తిరుపతి ప్లీనరీల అనుభవంతో ఏర్పాట్లను అద్భుతంగా చేశారు. కలెక్టరు, ఎస్.పి. శ్రీనేదురుమల్లి పద్మనాభరెడ్డి, కళ్యాణి ఫిలింస్ ప్రసన్న కుమారరెడ్డిలు దాదాపు నెల రోజులపాటు ఏర్పాట్లలో తలమునకలై పనిచేశారు. అందువల్లే దాదాపు లక్షమంది ప్రజానీకం హాజరైనా చిన్నపిసమెత్తు లోపం జరిగినట్లు ఆరోపణ రాలేదు. లాఠీలు ఝళి పించాల్సిన అవసరమే ఏర్పడలేదు.

సభ తంభన్‌గా ఆరున్నరకు ప్రారంభమైంది. అవార్డులు పొందిన తారాజన సందోహాన్నంతటినీ పేరు పేరునా పిల్చి, వేదికపై కూర్చో బెట్టేసరికి ముఖ్యమంత్రులిద్దరూ వచ్చేశారు. ఏర్పాట్లెంత ఆడంబరంగా జరిగాయో, కార్యక్రమమంత సాదాగా-

కొరవ 6 ఎ పేజీలో

## జగన్నాథుడి ఓటమికి అసమ్మతీయుల యత్నం?

ఉపఎన్నికల పోలింగు గడువు సమీపించింది. ప్రచారం చివర దశకు చేరింది. పాదయాత్రలొక ప్రక్క, బహిరంగ సభలు ఇంకొక ప్రక్క, ఉద్రేకాలు రెచ్చగొట్టే పత్రికా ప్రకటనలు మరొకప్రక్క ఉధృతంగా సాగుతున్నాయి. సనత్ నగర్‌లో మర్రి శశిధర్ రెడ్డికి సానుకూలమైన పరిస్థితి ఏర్పడిందని పరిశీలకుల అభిప్రాయం. తెలంగాణాలో అపారంగా వున్న చెన్నారెడ్డి గారి అనుచర బృందం పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆయన గెలుపుకు కృషి చేస్తున్నది. పార్టీలో ఆయన్ని ఓడించాలని ప్రయత్నించేవారూ ఎవరూ లేరు. తండ్రికి శత్రువులున్నా అది సంతతికి ప్రమాదం కల్పించడం లేదు. ముఖ్యమంత్రి శ్రీ జనార్ధన రెడ్డి సైతం ఈ నియోజక వర్గం పట్ల ప్రత్యేక శ్రద్ధకన్పరుస్తున్నారు. ఆయనే స్వయంగా ప్రచారం చేశారు కూడా! శశిధర రెడ్డి గెల్చినా, ఓడినా రాష్ట్ర రాజకీయాల పై పెద్ద ప్రభావమేదీ వుండదు గాబట్టి శశిధర రెడ్డి బ్రతికి పోయాడు!

కాని హిమయత్ నగర్ పరిస్థితి అది కాదు. ముఖ్యమంత్రి సీటు ఖాళీ అయితే నేను పోటీకి రెడీ అని జగన్నాథరావు చేసిన ప్రకటన, ఆయన మెడకే ఉచ్చు అయి చుట్టుకున్నది.

### హైదరాబాదు వార్తా కథనం

జనార్దన రెడ్డిని నైతికంగా దెబ్బ తీయడానికి అసమ్మతీయులు మొదట్లో ఈ ప్రకటనను వాడుకున్నా అప్పుడు పునరాలోచనలో పడ్డారు. ఈ పదవి ధ్యేయంగా పెట్టుకొని రెండున్నర సంవత్సరాల నుంచి అసమ్మతి కార్యకలాపాలు నిర్వహిస్తున్న డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డికి జగన్నాథ రావంటే భయం పట్టుకొన్నది. పివితో

కొరవ 6 ఎ పేజీలో

Estd : 1988

Phones : 25199 & 28530

*DR. SARVEPALLI RADHAKRISHNAN*

# SCHOOL OF SECONDARY EDUCATION

( AN OFFSPRING OF Dr. SRK COLLEGE OF COMMERCE )

Behind Jaya Bharath Hospital - NELLORE - 524 003

## ADMISSIONS FOR 1992- 93

ఈ సంవత్సరము Second Section ప్రారంభించుచున్నాము. Play Class నుండి VIII th Class వరకు 25 మంది విద్యార్థులను చేర్చుకొని, రెండు సంవత్సరములలో అత్యధిక మార్కులు వారు సాధించునట్లు చేయుటకు యేర్పాట్లు చేయుచున్నాము. జూన్ 15వ తేదిలోగా సంప్రదించండి.

**1992 X Result**

**I Classes 31**
**II Classes 3**
**III Classes 1**

**Results : 100%**

**P. Krishna Murthy**, M.Com.,
Director

## Play Class to X Class

**( English Medium only)**

1. 7 th Class వరకు CBSE Syllabus ( NCERT BOOKS)
2. 8th to 10th Class State Syllabus
3. క్లాసుకి 25 మంది విద్యార్థులు మాత్రమే
4. Teachers అందరూ Qualified మరియు Subject Experts అగుట చేత పిల్లలను తీర్చి దిద్దుటలో నిష్ణాతులై యున్నారు
5. Subjects తో పాటుగా Quiz & Elequence లో శిక్షణ కలదు.

**P. Satya Prema devi** M.A.
Vice - Principal.

# కోట్లాది నిధుల వరదతో అరిచే నోళ్లు మూత!

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి మూడు రోజుల నుంచి నెల్లూరులో తిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పుష్పక విమానం. గండభేరుండ పక్షి వలె జిల్లా మొత్తం ఎగురుతున్నది. తడ నుంచి అల్లూరు వరకు, వాకాడు నుంచి బుచ్చి వరకు పదుల సంఖ్యలో కార్యక్రమాలు; హెలికాప్టర్ క్రిందకు దిగడం, పైకి ఎగరడం చూస్తుంటే కోడి పిల్లలు కన్పడగానే అమాంతం క్రిందకు దూకే గ్రద్ద జ్ఞాపకం వస్తుంది. ఆ స్పీడు, ఆ పరుగు అందుకోవడం మానవ మాత్రుడికి సాధ్యం కాదు. జనార్దన రెడ్డి రాజకీయ ప్రాభవం వెలిసి వుంది. ఆయన పర్యటనల తీరు. ముఖ్యమంత్రిత్వం హోదాను, దర్పాన్ని నిలబెట్టే రీతిలో వున్నాయి సభలన్నీ!

ఈసారి జనార్దన రెడ్డి జిల్లా పర్యటన, జిల్లాకు నిజంగా ఉపకరించేది కావడం విశేషం. తన పేరును శాశ్వతంగా నిలిపే పలు పథకాలు ప్రారంభించారు. వీటిలో చెప్పుకోదగ్గది - పెన్నా డెల్టా డ్రైనేజి అభివృద్ధి పథకం. అల్లూరు, కోవూరు, సర్వేపల్లి నియోజక వర్గాల పరిధిలోని లక్షా విల్లర ఎకరాలను వరద ముంపు నుంచి రక్షించడంతో పాటు, పైర్లకు నీటి ముంపు బాధ కూడా తప్పించే పద్దెనిమిదిన్నర కోట్ల పథకం ఇది. దుగరాజపట్నం వాకాడు, చిట్టమూరు, దొరవారి సత్రం, సూళ్లూరుపేట ప్రాంతాల లోని ఉప్పునీటి కాలువలపై రెగ్యులేటర్లు (వెక్ డ్యాములు) నిర్మించే పథకం రెండవది. సముద్రపు ఆటుపోట్లలో ఉప్పునీరు వెనక్కు పారే ఈ కాలువలకు చెక్ డ్యాంలు నిర్మించడం వల్ల, వర్షపు నీరు, ఉప్పునీటిలో కలవకుండా నిలువ చేసే వీలు కలుగుతుంది. రైతులు ఈ కాలువలను సాగునీటి కోసం వినియోగించుకో గలుగుతారు.

## ముఖ్యమంత్రి మూడురోజుల పర్యటన

ముఖ్యమంత్రిగా జనార్దన రెడ్డి కీర్తిని చిరకాలం నిలిపే మరొక ముఖ్యకార్యక్రమం - జిల్లా కోర్టు భవనాల నిర్మాణం. వివిధ దశలలో దాదాపు రెండు కోట్ల వ్యయంతో అత్యంతాధునికంగా నిర్మించ బోతున్నారీ భవనాలను. తడ దగ్గర, టూరిజం కాంప్లెక్స్‌కు చేసిన శంకుస్థాపన పులికాట్ దీవి ప్రాముఖ్యతను పెంచుతుంది; బోర్డులు చూచి తృప్తి పడడం తప్ప, నేల పట్టు పక్షుల రక్షిత కేంద్రం ఎక్కడ వుందో తెలియని జిల్లా వాసులు, ఇక్కడి నుంచి అరుదైన ఆ పక్షి జాతుల విన్యాసాలను వీక్షించవచ్చు.

హైదరాబాదు పొలిమేరలు దాటి బయటకు రాని నంది అవార్డుల ఉత్సవాన్ని నెల్లూరీయులకు చూపించ తలింపజేశారు ముఖ్యమంత్రి. ఆ ఉత్సవం పుణ్యమా అని ఎసి స్టేడియం రోడ్డు మౌంట్ రోడ్డు మాదిరి తయారైంది.

వాగ్దానాలు తప్ప, చేసిన మేలేమి లేదని నణుగుతుండిన విమర్శకుల నోళ్లను ఈ పర్యటన ద్వారా మూత వేయించారు ముఖ్యమంత్రి. ఆయనీ పదవికి రాకుంటే, జిల్లా పట్ల మక్కువ చూపకుంటే, ఇంక రెండు తరాల పాటు తల్లక్రిందులుగా తపస్సు చేసినా జిల్లాకు వచ్చే పథకాలు కావివి. ఏడాదిన్నర కాలం నుంచి చేపల రైతులు ఆందోళన చేస్తుండిన, ఆవేదన చెందుతుండిన కరెంట్ బిల్లుల సమస్యనూ జనార్దన రెడ్డి ఈ పర్యటనలో పరిష్కరింపజేశాడు. రైతుల మొక్కువిండి. రు. 1.60 పైసల లెక్కన దండుతుండిన యూనిట్ చార్జిని 65 పైసలకు తగ్గించి వేశాడు; అది వద్దనుకునే రైతులకు హార్స్‌పవర్‌కు ఏడాదికి రు. 750 లు చెల్లించే స్వేచ్ఛ కల్పించాడు.

కొరవ 7 పేజిలో

# పినాకి తీరం

## ఇంతకూ తప్పెవరది?

డాక్టర్ యలమంచిలి శివాజి రాజ్యసభ సభ్యుడు; రైతు సమస్యల కోసం, ముఖ్యంగా గుంటూరు పొగాకు, పత్తి రైతుల కోసం శ్రమించి పనిచేసే రైతు శ్రేయోభిలాషి; విజయవాడ ఆకాశవాణి ప్రాంతీయ వార్తల్లో అనివార్యంగా నిత్యం వినబడే తెలుగుదేశం నాయకుడు. అటువంటి శ్రీ శివాజి తనను ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి చెంపలు పగులగొట్టాడని వార్తపై వివరణ ఇవ్వడంలో పడిన అవస్థ జాస్తి ఆశ్చర్యం కలుగుతుంది. డొంక తిరుగుడుగా చెప్పినా, మసిబూసి మారేడు కాయ చేయజూచినా, ఎవ్వరి మనసు నొవ్వకుండా మాట్లాడి తప్పించు కోదలచినా సత్యం దాగదు; సత్యం సత్యమే! ఈ విధంగా త్రిప్పించి మళ్లించి చెప్పినా అందులో నుండి సత్యాన్ని గ్రహించడం కష్టమేమీ కాదు. ఎట్లయితే నేమి నిజం చెప్పినందుకు డాక్టర్ శివాజి అభినందనీయుడు. అదే విధంగా వాస్తవాన్ని నిర్భీకంగా వెంటనే వెల్లడించ కుండా అనవసర వివాదానికి ఆస్కారమిచ్చిన ఆయన బలహీనత అసమర్థనీయం!

ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి తన గుంటూరు జిల్లా పర్యటనలో యడ్లపాడు హెలిపాడ్ వద్ద డాక్టర్ శివాజీని చెంపలువాయించాడని హిందూ పత్రిక ప్రముఖంగా ప్రకటించింది. ఆ వార్త వచ్చిన రోజా హైదరాబాదులో మహానాడు సభలో వున్న ఎన్టీఆర్‌కు ఆ వార్త చూపబడింది. దానితో ఆయన రెచ్చి పోయి జనార్దన రెడ్డిని అలబడి పదజాలంతో, అనాగరికంగా, మొరటుగా అత్యంత జుగుప్సాకరంగా తిట్టాడు. మృగమన్నాడు, పశువన్నాడు, గాడిద న్నాడు.. ఆ సమయంలో నోటికొచ్చిన మాటలన్నీ ప్రయోగించాడు. ముఖ్యమంత్రి చర్యను నిరసిస్తూ మహానాడు చేత ఒక తీర్మానం కూడా చేయించాడు. మహానాడు జరుగు తుండిన రోజుల్లోనే ముఖ్యమంత్రి శివాజీని కొట్టలేదనే వార్త వచ్చింది. తిట్టిన తిట్లు, చేయించిన తీర్మానాల్ని వాపస్ తీసుకోడానికి పరువు అడ్డుపడి తన తొందర పాటుకు, తెలివి తక్కువ తనానికి నాలుక కొరుక్కొని మిన్నకుండి పోయాడు రామారావు.

ముఖ్యమంత్రిని మృగమన్న తానే పశువు అనే భావం కల్గించుకున్నాడ!

జరగాల్సిన గొడవంతా జరిగి పోయిన తర్వాత, ముఖ్యమంత్రికి మసి బూయబడిన తర్వాత, తాపీగా డాక్టర్ శివాజీ ఆ సంఘటనను గూర్చి గుంటూరులో విలేఖరులకు యుక్తి యుక్తంగా వివరణ ఇచ్చారు. జనార్దన రెడ్డి తనను చెంపలు వాయించలేదట; చనువుతో చెంపలు నిమురుతూ తోడు బ్రతిమలాడాడట! హిందూ విలేఖరి చెంప పగుల గొట్టినట్లు వ్రాయడంలో పొరపాటు లేదట; ఆ వాతావరణాన్ని, ఆ సన్నివేశాన్ని చూచిన ఎవరికైనా ఆ విధంగానే అనిపిస్తుందట! రామారావు గారు ఈ విషయంలో మాట్లాడడంలో తప్పులేదట! — ఈ విధంగా వుంది

కొరవ 11 పేజిలో

## ఉత్తరక్రియలు



### కనమర్లపూడి మహాలక్ష్మమ్మగారు

24.5.92 తేది ఆదివారం రాత్రి 8.30 గంటలకు స్వర్గస్తులైనారు

**7.6.92 తేది ఆదివారం 15 వ రోజు "శిలోద్వాసన"**

**8.6.92 తేది సోమవారం 16 వ రోజు "పొత్తర్లు"**

ఆదరింపులు, వైకుంఠ సమారాధన

కావలి కొత్తబజారులోని మా స్వగృహమునందు జరుగును.

కావున తెలియజేయడమైనది.

కుమారులు—కోడళ్ళు

కనమర్లపూడి హనుమంతరావు – అనసూయాదేవి

కనమర్లపూడి కోటేశ్వరరావు – వింధ్యారాణి

అల్లుళ్లు—కుమార్తెలు

బొగ్గరపు కృష్ణమూర్తి – రామసుబ్బరత్నమ్మ

మెంటా చినబాలకృష్ణయ్య – సౌభాగ్యం



4 తేది రాత్రి నంది అవార్డుల సభలో రఘుపతి వెంకయ్య అవార్డు స్వీకరిస్తున్న కె. విశ్వనాథ్; వేదికపై ముఖ్యమంత్రులిద్దరూ జనార్దన రెడ్డి, జయలలిత

## నెల్లూరు ముచ్చట్లు

6 పేజి కొరవ

### ఎండలు

ఈ వారంలో నెల్లూరులో రికార్డయిన ఉష్ణోగ్రత వివరాలివి –

| తేది | ఫారెన్ హీట్ డిగ్రీలు |
|---|---|
| మే 30 | 105.2 |
| 31 | 103.2 |
| జూన్ 1 | 104.3 |
| 2 | 105.8 |
| 3 | 105.4 |
| 4 | 104.9 |
| 5 | -104.7 |

### ఇంటర్మీడియట్ ఫలితాలు

ఇంటర్మీడియట్ ఫలితాలు అందినంత వరకూ దిగువ యిస్తున్నాము. బ్రాకెట్లలోనివి ఫస్ట్ క్లాసులు.

| కాలేజి పేరు | హాజరైన వారు | ఉత్తీర్ణులైనవారు | శాతం |
|---|---|---|---|
| రత్నం కోచింగ్ | - | | 96 |
| నారాయణ కోచింగ్ | 300 | 248(150) | 82 |
| శ్రీనివాస జూనియర్ కాలేజి | 54 | 39(35) | 76 |
| జి.వి.ఆర్.ఆర్ | 280 | 82(20) | 41 |
| కె.ఎ.సి | 405 | 170(82) | 34 |
| డి.కె.డబ్లు | 485 | 159(90) | 33 |
| విద్యానగర్ | 240 | 82(20) | 33 |
| ఆత్మకూరు | 202 | 60(18) | 29 |
| వి.ఆర్.కాలేజి | 1164 | 313(170) | 27 |

### విఆర్ హైస్కూల్‌లో కో ఎడ్యుకేషన్

నెల్లూరు విఆర్ హైస్కూలులో ఈ ఏడాది నుంచి ఆడపిల్లలను కూడా చేర్చుకుంటున్నారు. మూరేళ్ల వయస్సు తర్వాత ఆడ, మగ కలిసి చదివితే స్కూలుకు శీలభంగమేదీ కలగదని జ్ఞానోదయం కల్గినట్లుంది. 6 నుంచి 10 తరగతి వరకు ఆడపిల్లలను చేర్చుకుంటారట. ప్రతి క్లాసులో ఇంగ్లీషు మీడియం కూడా వుంది. ఆసక్తి కల్గిన వారికి ఆహ్వానమందజేస్తున్నారు హెడ్మాస్టర్ శ్రీ నారసింహారెడ్డి

ఎంత సంఖ్య పెరిగినా యాజమాన్యం ఎంత అశ్రద్ధ చేసినా చదువు కోవాలనుకొనే పిల్లలకు అప్పటికీ ఉత్తమమైనా స్కూలు విఆర్ హై స్కూలు. వేలు ఖర్చయ్యే ప్రైవేటు స్కూళ్లకంటే, ఎంతో నయం!

కొరవ 6–B పేజిలో


## అపోలో హాస్పిటల్

నెల్లూరు

నెల్లూరు మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త

ప్రముఖ హృద్రోగ నిపుణులు "డా" చంద్రశేఖర్ "D.M" కార్డియాలజిస్ట్, అపోలో హాస్పిటల్స్ మద్రాసు వారు ఈ క్రింది తేదీలలో మా హాస్పిటల్‌లో సంప్రదింపులకు లభించెదరు.

| |
|---|
| 13-6-92 |
| 14-6-92 |
| 20-6-92 |
| 21-06-92 |
| 27-06-92 |
| 28-06-92 |

### గమనిక

ముందుగా అపాయింట్ మెంట్

తీసుకొన్నవారినేచూడగలరు;

కుక్క కాటుకు సంబంధించిన ARV టీకాలు

ఎల్లవేళలా మా హాస్పటల్ లో లభించును.


## ఓటమి

(మొదటి పేజీ కొరవ)

ఆయనకున్న సాన్నిహిత్యం దృష్ట్యా ముఖ్యమంత్రి మార్పు అంటే జరిగితే తనకు ఆశాభంగమెదురయ్యే పరిస్థితి వుందని రాజశేఖర్ ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు అవకాశం చేజారితే ఇక జీవితంలో రాదన్న సంగతి ఆయనకు బాగా తెలుసు. జగన్నాథ రావు ఒకసారి ముఖ్యమంత్రి అయితే, అప్పటికి ఎన్నికలు దగ్గరకు వస్తాయి కాబట్టి, దిగే ప్రశ్న వుండదు. అందువల్ల మొక్కగా వుండగానే త్రుంచి వేస్తే, తనకు భవిష్యత్‌లో పెద్ద అవరోధం తొలగిపోతుందని ఆయన ఆలోచన. ఆ దృష్టితోనే ఆయన జగన్నాథరావు ఓటమికి రహస్యంగా ప్రయత్నిస్తున్నాడని, హనుమంతరావు వంటి వారిని పురికొల్పుతున్నాడని చెప్తున్నారు.

## నంది

(మొదటి పేజీ కొరవ)

సింపుల్‌గా జరిగిపోయింది. స్వాగత నివేదిక సమర్పణాదులు పూర్తి కాగానే అవార్డుల పంపకం ; గంటకు పైగానే పట్టిందది. అందంగా అలంకరించుకున్న ఇద్దరు అమ్మాయిలు నంది బహుమతులు పట్టుకొని వయ్యారంగా వేదిక మధ్యకు తేవడం - జయలలిత చేతులమీదుగా అందించడం - క్రమ శిక్షణతో, క్రమ పద్ధతిలో జరిగిపోయింది. పెద్దగా ఉపన్యాసాలు లేవు. కె. విశ్వనాథ్, దాసరి మాత్రం రెండేసి ముక్కలు మాట్లాడారు. కుమారి జయలలిత స్వచ్ఛమైన తెలుగులో లఘు ప్రసంగం చేశారు. జనార్దనరెడ్డిగారు రాష్ట్ర ప్రభుత్వం సినిమా పరిశ్రమకు చేస్తున్న మేలును క్లుప్తంగా వివరించారు.

అయితే ఉత్సవం ఎంత నయనానందకరంగా జరిగిందో, ఉత్సవానికి విచ్చేసిన జనసందోహానికి అంత నిరుత్సాహం అవరించింది. శ్రీదేవి రావడం లేదనే వార్త ధృవపడగానే సగం మంది నీరసపడిపోయారు. అప్పటికీ ఆశచావక, వేదికపై మిలమిల మెరిసే తారామణులను దర్శించి పునీతులౌదామని తపన పడిన వారికి మితిమీరిన సెక్యూరిటీ ఏర్పాట్లు అడ్డం వచ్చాయి. జయలలిత ప్రాణ రక్షణకోసం వేదిక నుంచి జనాన్ని అర ఫర్లాంగు దూరం నెట్టేశారు. వేదిక ఆకాశమంత ఎత్తుంది. మంత్రులను ముందు వరుసలో కూర్చోబెట్టి నటీనటులను వెనక వరుసల్లో కూలేశారు.

అవార్డు నందుకోవడానికి వచ్చిన ఆ ఒక్క ఆ ఒక్క క్షణం ఏ నటీమణి, నటుడు లేదా నటుడు కూడాజనం కంటబడలేదు. ఎకె 47 తుపాకులు పట్టుకొని నిలబడ్డ పోలీసులను చూచి తృప్తి పడవలసి వచ్చింది. ముందు వరుసలో కూర్చున్న కొద్ది మంది తప్ప, 90 శాతం జనానికి వేదికపై వున్నవారెవరూ కన్పడనే లేదు. అవార్డులు స్వీకరించిన తారామణుల చేత ఒకటి రెండు మాటలు మాట్లాడించి వుంటే కొంత బాగుండేది. కాని అదీ చేయలేదు. ఎంత ఉత్సాహంగా, పోలీసుల కసుర్లు విసుర్లు భరించి, మద్రాసు బస్టాండు దగ్గర ట్రాఫిక్ ఆపివేసినా అంతదూరం నడిచి వచ్చారో, అంతే నిరుత్సాహంతో వెనుదిరిగారు జనం. ఈ నంది ఉత్సవం, సింహపురీయులను ఎంత నీరస పరచిందో!


## గుడివాడ స.బ్.కోర్టువారి సమక్షమునకు

*OS 55/90 - EP 109/91*

దోనెపూడి రామచంద్రరావు తండ్రి ఆదినారాయణరావు

గుడివాడD.HR.

And

1.హనుమార రామస్వామి S/o కృష్ణప్రసాద్ గారు

2. హనుమార సత్య శ్రీనివాస్ ( తండ్రి రామస్వామిగారు) J.D.Rs

పా. భాను అపార్టుమెంట్సుమొగలరాజపురం, విజయవాడ 10.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై కోర్టువారివద్ద ది.29-6-92 తేదిన వేలం వేయబడును.

షెడ్యూలు కృష్ణా జిల్లా ముదినేపల్లి సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా ముదినేపల్లి మండలంలో చేరినటువంటిన్ని యీ నెంబరు జడ్జిమెంట్ డేటార్స్‌కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములులి కలిగినటువంటిన్నియీ డిక్రి బాకీక్రింద ప్రథమ చార్జిగా వున్నటువంటిన్ని వేలం కావలసిన స్థిరాస్థి షివరం

1. సర్వేనెంబరు 116 య.4.06 సెంట్లలో దక్షిణపు వైపు య.2-06= 0.834 Hc పల్లంభూమి

హద్దులు : తూర్పు పంట కాల్వ

దక్షిణం హనుమార రాజేంద్ర ప్రసాద్

పడమర దుక్కిపాటి నాగరత్నమ్మ వగయిరాలు భూమి

ఉత్తరం యీ నెల్లూరులోని కల్లూరి కనకయ్య వగయిరాల భూములు

Encomberances

1. EC దాఖలా 1లోన ఎంట్రీ ది.7-7-83/12.7-83న ఆస్థి హక్కు దాఖలా ఆస్తి మరికొంత ఆస్తి 1వ Jdr పెయ్యేరు CCS వారి వద్ద రు.4000 అప్పు తీసుకొని అస్వాధీనపు తనఖా డిక్లరేషన్ వ్రాయించి ఇచ్చినట్లు కనబడుచున్నది. సదరు తనఖా అమలులో ఉన్నందులో లోబడి వేలం కావలెను.

E.C.దాఖలా 2:3 ఎంట్రీలో ఆస్తిహక్కు దాఖలా ఆస్తిని 26.11.87/27.11.87 v తిపిర్నేని ప్రమీల గారి రూ 40000రు.లకు నెలకు 1కి 100కి 1.25 చొప్పున వడ్డీ తో ఇమ్మలాగున Jdr వ్రాయించి యిచ్చిన అస్వాధీనపు తనఖా అయివున్నది. సదరు తనఖా క్రింద యీ D.H.R. గారి వలన తిపిర్నేని ప్రమీలగారు యి DHR గారి వలన 30000లు పుచ్చుకొని యి DHR గారి పేర ది 10.10.88/10.10.88 తేదిన ట్రాన్స్‌ఫరు చేసి రిజిష్టరు చేసి యిచ్చినారు. సదరు తనఖా పత్రమును బట్టి DHR ఈ నెంబరున దావా తెచ్చి డిక్రి పొంది వేలముకు తీసుకొనివచ్చుచున్నందున లోబడ అగత్యంలేదు

శిస్తు ఎకరా 1కి రూ150.00

DHr కిమ్మత్తు రూ35000/-

అమీనా గారి కిమ్మత్తు 40000/-

T.V. Sarma

Dhr తరపు అడ్వకేటు.

ఫోన్స్ : 26046,
23781

# రావూస్
# రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

జి.యన్.టి. రోడ్డు, బుజబుజనెల్లూరు, చెముడుగుంట పోస్ట్, (బాలాజీ స్టీల్స్ సమీపంలో)
ఆఫీసు: రావూస్ కోచింగ్ సెంటర్, చాకలి వీధి, నెల్లూరు

అత్యుత్తమ శిక్షణ     అపూర్వ ఫలితాలు     ఆధునిక వసతులు



1983 సంవత్సరంలో స్థాపించబడి ఇంటర్మీడియట్, ఎంసెట్‌లకు ఉత్తమ విద్యా బోధన చేస్తూ, ఉత్తమ ర్యాంకులను సాధిస్తూ, అత్యుత్తమ విద్యాసంస్థగా 'రావూస్ కోచింగ్ సెంటర్' పేరొందింది. అదే 'రావూస్' ఆధ్వర్యంలో "రావూస్ రెసిడెన్షియల్ కాలేజి" నెల్లూరుకు 7 కి.మీ. దూరంలో రణగొణ ధ్వనులకు దూరంగా, ప్రశాంత వాతావరణంలో నెలకొల్పబడింది. అనుభవజ్ఞులైన ఉత్తమ అధ్యాపకులచే సుశిక్షణ. రెసిడెన్షియల్ వార్డెన్‌లచే పర్యవేక్షణ, చక్కని లెబరేటరీ సౌకర్యం, మంచి లైబ్రరీ మరియు అన్ని వసతులు కలవు.

జూనియర్ ఇంటర్: M.P & Bi.P (TM & EM) లకు అడ్మిషన్లు ప్రారంభమైనవి. రూ. 30/- M.O/D.D పంపి అప్లికేషను, ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

సీనియర్ ఇంటర్: క్లాసులు జూన్ 1 నుండి ప్రారంభమైనవి.

NOTE: ఇతర కాలేజిలలో జూనియర్ ఇంటర్ చదివి, సీనియర్ ఇంటర్ మా కాలేజిలో చేరుటకు ప్రవేశము కలదు.

ఫీజు వివరాలు : ఇంటర్, ఎంసెట్ మెటీరియల్‌తో సహా శిక్షణ, వసతి భోజనము, పర్యవేక్షణతో మొత్తం ఫీజు కేవలం రూ. 12,000/- మాత్రమే. ఫీజు 3 వాయిదాలలో చెల్లించవచ్చు.

## మెరిట్ విద్యార్థులకు రాయితీలు

10 వ తరగతి స్టేట్ ర్యాంకులలో 10 లోపు ర్యాంకు పొందిన వారికి శిక్షణ, భోజనం వసతి ఉచితం.

500 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 2,000-
450 మార్కులు సాధించిన వారికి రూ. 1,500/-
400 మార్కులు సాధించిన వారికి రూ. 1,000/-
ఫీజులో మినహాయింపులు ఉంటాయి.

**NOTE:** ఇంటర్‌లో మెరిట్ స్కాలర్ షిప్ ఇవ్వబడును.

స్థాపితం : 1983     ఫోన్స్ : 26046, 23781

# రావూస్
# కోచింగ్‌సెంటర్

ఐ.ఆర్.సి. ఎదురుగా, చాకలివీధి, నెల్లూరు -1

## గత 9 సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలందిస్తున విద్యాసంస్థ

*సీనియర్ ఇంటర్ M.P & Bi.P (TM & EM) అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు May 18 నుండి ప్రారంభమైనవి. సీనియర్ ఇంటర్ రెండవ బ్యాచ్ జూన్ - 5 నుండి ప్రారంభం.*

*జూనియర్ ఇంటర్ M.P & Bi.P (TM & EM) అడ్మిషన్లు మే 21 నుండి జరుగుచున్నవి. గత సంవత్సరాల వలెనే ప్రతి సబ్జక్టులోనూ కనీసం 25 యూనిట్ పరీక్షలు నిర్వహించబడును.*

*సీనియర్ ఇంటర్ సిలబస్ సెప్టెంబర్ ఆఖరుకు పూర్తి చేసి అక్టోబరు నుండి EAMCET కోచింగ్ యివ్వబడును.*

**NOTE:** ముందుగానే అడ్మిషన్ తీసుకొని స్టడి మెటీరియల్ పొందవచ్చును.

# గూడూరు టౌన్‌లో విపరీతంగా విద్యుత్ చోరీ ?

విద్యుత్ చౌర్యం అంటే ఎలా వుంటుందో గూడూరు టౌన్‌కి వెళ్లి చూసి తెలుసుకోవాలంటున్నారు. సాధారణంగా కరెంట్ దొంగతనానికి పల్లెలు ప్రసిద్ధి. స్తంభానికి రెండు గడలు ప్రేలాడదీసి, మోటార్లు గిట్టుల్లు నడిపించేసు కుంటుంటారు. దానికి రైతులను తప్పు పట్టవలసిన పని కూడా లేదు. మోటారుకు కనెక్షన్ ఇమ్మంటే అధికారులివ్వరు. సంవత్సరాల తరబడి సర్వీసుల చుట్టూ తిరిగినా అప్లికేషన్ కదలదు. ఎంత కాలం పొలాలు బీడు పెట్టుకుంటారు? అందుకే వైర్లు తగిలించి విద్యుత్ చోరీ చేస్తారు రైతులు. దాన్ని చోరీ అనడానికి కూడా లేదు. కడప జిల్లాలో అయితే గ్రామాలకు గ్రామాలే కరెంట్ మీటర్లంటే ఎట్లా వుంటాయో ఎరుగవట. బజారులో చవకగా దొరికే జీఐ వైరు చుట్టలు కొనుక్కుపోయి, చవకలనే స్తంభాలుగా నాటి, దర్జాగా కరెంట్ తెచ్చుకుంటారట. అదేమని అడగడానికి ఏ అధికారికీ గుండెలు వుండవు; అడిగితే బాంబులు పడ్తాయి. వారితో పోలిస్తే నెల్లూరు రైతులు చేసే తప్పు, తప్పు క్రిందే రాదు.

గూడూరు టౌన్‌లోని విద్యుత్ చోరీకి వినియోగదారుల కంటే, విద్యుత్ ఉద్యోగులదే బాధ్యతగా కన్పిస్తున్నది. స్లాబ్ పద్ధతిలో బిల్లులుండే మీటర్లను తిరగనివ్వకుండా చేసి, రీడింగ్ నోట్ చేసుకోవడానికి వచ్చినపుడల్లా మామూళ్లు దండుకపోతున్నారన్నది అభియోగం. ఈ చౌర్యం లక్షలలో వుందని చెప్తున్నారు. అలవ్యమయ్యేసరికి, వ్యత్యాసం వచ్చే మొత్తం భారీగా వుంటున్నది. దాన్ని చెల్లించలేక పోవడంతో చాలా కనెక్షన్లు పీకి పారేస్తున్నారు. తప్పు విద్యుత్ శాఖదయినా శిక్ష మాత్రం వినియోగదారుడికే పడుతున్నది. రాష్ట్రమంతా ఇదే సమస్య అయినా గూడూరు టౌన్‌లో మరీ ఎక్కువగా ఫిందంటున్నారు.

## జిల్లావార్తలు

టౌన్‌లో సిబ్బంది సంఖ్యను పెంచి, రీడింగ్ సక్రమంగా తీయనిదే ఇటు వినియోగదారులు అటు సంస్థ కూడా నష్టపోక తప్పదు.

### నారాయణ రెడ్డి పేట 7 తరగతి ఫస్ట్



నారాయణ రెడ్డి పేట జి.ప్ర.ప. హై స్కూలుకు చెందిన కుమారి బి. పద్మజ 7 తరగతి పరీక్షల్లో జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఆమెకు లెక్కల్లో 100, సోషల్ స్టడీస్‌లో 97, సైన్సులో 91, ఇంగ్లీషులో 94, తెలుగులో 92 మార్కులు వచ్చాయట. మొత్తం మీద నూటికి నూరు శాతానికి 21 మార్కులే తక్కువ.

ఇంతటి అసాధారణ ప్రతిభ కనబరచిన ఆ బాలికకు మా అభినందనలు.

### జయంపు సన్మానం

బాలాయపల్లి మండలం, జయంపులో శ్రీ కృష్ణ నాట్యమండలి తరఫున పలువురు కళాకారులను సత్కరించారు. సభను, ప్రసిద్ధ నటీమణి శ్రీమతి గూడూరు సావిత్రి అధ్యక్షించారు. ప సర్పంచ్ శ్రీ అందూరు పరంధామ రెడ్డి, ఎఎఒ శ్రీ గూడూరు సుధాకర రెడ్డి, శ్రీ పి. జయచంద్రారెడ్డి మాట్లాడారు.

కళాకారులు – డాక్టర్ కె. సి. శేఖర్, శ్రీ జయంపు కృష్ణ, శ్రీ వి. రమణారెడ్డి, శ్రీ బి. జయరామరెడ్డి; శ్రీ జె. సుందరయ్య, శ్రీ ఎ. కాలేషా, శ్రీ ఎ. అల్లీబాషా, శ్రీ సి. మస్తాన్ శ్రీ యాదవ ప్రసాద్, శ్రీ మల్లు రవి సభ నిర్వహించారు. చివర్న బాలనాగమ్మ నాటక ప్రదర్శన జరిగింది.

### సింగపేట నేత్రదానం

అల్లూరు మండలం, సింగపేటలో 22 తేది ఉదయం కేతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి (84) అనే ముదుసలి నుంచి నెల్లూరు నేత్రదాతల సంస్థ కళ్లను సేకరించింది. ఆయన బ్రతికున్నపుడే సంస్థకు రు. 500 లు విరాళమిచ్చి, తన మృతి తర్వాత తన కళ్లను విరాళంగా తీసుకోమని వ్రాసి ఇచ్చారట. 22 తేది రాత్రి, అంతిమ క్షణాలు సమీపించగానే వారి కుటుంబీకులు సమాచారం అందించడం వల్ల – డాక్టర్ ఎ.వై.కృష్ణ, శ్రీ తిక్కవరపు సుకుమారరెడ్డి సింగపేట వెళ్లి ఆయన మరణం తర్వాత నేత్రాలు సేకరించి, మద్రాసుకు పంపారు.



న్యాయవాది పివి రమణారెడ్డి కుమారుడు శ్రీనివాసులు రెడ్డి, వినయ; వివాహం 8 తేది నెల్లూరులో జరిగింది.


## డాక్టరు ఎన్ సుబ్రమణ్యారెడ్డి

M.S.,F.I.C.S.(మెల్లకన్ను చికిత్సానిపుణులు, హైదరాబాదు)


జూన్ నెల 14 వ తేది - రెండవ ఆదివారం ఉదయం 9 గం. నుండి 1 గం. వరకు జ్యోతి నర్సింగ్ హోమ్, వి.ఆర్.కాలేజి సెంటరు నందు Eye Computer , Synoptophone ద్వారా పరీక్షలు జరిపి, అవసరమైన వారికి మెల్ల కన్ను ఆపరేషన్లు చేయుదురు.

వారిని సంప్రదించ దలచుకొన్న వారు ముందుగా అపాయింట్ మెంట్ తీసుకొనవలెను.

డా.పి.రఘురామిరెడ్డి M.S.D.O.,

Phones 22143, 24039.





PHONE: 27788

# MODERN SCHOOL

RECOGNISED BY THE GOVT OF. A.P.

SARASWATHI NAGAR, NELLORE-2

Dedicated and Experienced Teachers

Modern Techniques in Teching

High Standards even in lower classes

COMPUTERS

From LKG to X

(First of its kind in the State)

ADMISSIONS FROM

9 A.M. to 11 A.M. EVERYDAY

LAURELS WON DURING 1991 - '92

- FIRST PLACE IN THE DISTRICT IN THE SSC PUBLIC EXAM WITH CENT PERCENT MARKS IN MATHS
- STATE RANKS IN THE NATIONAL TALENT SEARCH EXAMINATION
- TOP MOST PLACE IN THE SCIENCE TALENT COMPETITION AT THE DISTRICT LEVEL
- SECOND PRIZE IN THE DISTRICT SCIENCE FAIR
- PRIZES IN ALL EXTERNAL COMPETITIONS

HEARTY CONGRATULATIONS

TO OUR BELOVED STUDENT

M. SUPRIYA

X CLASS

WHO SECURED FIRST RANK IN THE DISTRICT


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore.